**Eenadu**

# మరో 494 పోలీసు కొలువులు

- కమ్యూనికేషన్స్ విభాగంలో భర్తీ.. 7 నుంచి దరఖాస్తుల ఆహ్వానం

అమరావతి, ఆగస్టు 27 (ఆంధ్రజ్యోతి) : నిరుద్యోగులకు పోలీస్ శాఖ మరో తీపికబురు అందించింది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ కమ్యూనికేషన్ విభాగంలో 494 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలచేసింది. ఇటీవలే 4,845 పోలీసు పోస్టులకు రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే! ప్రస్తుతం ఈ కమ్యూనికేషన్స్‌లో పోలీసు పోస్టుల భర్తీకి.. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన 18 నుంచి 22 ఏళ్ల మధ్య వయసున్న వారు అర్హులు. సెప్టెంబరు 7 నుంచి అక్టోబరు 1వరకూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్ష ఉండదని, టెక్నికల్ అంశాలపై 200 మార్కులకు ప్రిలిమినరీ పరీక్ష ఉంటుందని రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ అతుల్ సింగ్ వివరించారు. పోలీసు నియామక బోర్డు వెబ్‌సైట్ www.recruitment.appolice.gov.in నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని మీ సేవా కేంద్రాల ద్వారా అప్‌లోడ్ చేయవచ్చని వివరించారు.